ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 06.02.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అమెరికా నుండి భారతీయులను బహిష్కరించడంతో పాటు పలు అంశాలపై ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య, పార్లమెంటు ఉభయ సభలు వాయిదా పడ్డాయి.
2. ఈశాన్య రాష్ట్రాలు - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో - అభివృద్ధి మార్గంలో పయనిస్తున్నాయని - హోంమంత్రి అమిత్ షా అన్నారు.
3. ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో ఈ రోజు “2025 జనజాతి సాంస్కృతిక సమాగం” జరగనుంది.
4. మూడు మ్యాచ్‌ల వన్డే క్రికెట్ సిరీస్ లో భాగంగా ఈ రోజు నాగ్‌పూర్‌లో జరిగే మొదటి మ్యాచ్ లో భారత్ - ఇంగ్లాండ్ జట్టుతో తలపడుతుంది.

----------------------------

**PARL ADJOURN**

అమెరికా నుండి భారతీయులను బహిష్కరించడంతో పాటు పలు అంశాలపై ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య, పార్లమెంటు ఉభయ సభలు ఈ రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. లోక్ సభ సమావేశమైన వెంటనే - కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల సభ్యులు నినాదాలు చేస్తూ తాము ప్రతిపాదించిన అంశాలపై చర్చకు డిమాండ్

చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ముందుగానే వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించింది. స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ఈ విషయం విదేశానికి సంబంధించిన అంశామని, సభ సజావుగా సాగేందుకు సహకరించాలని కోరారు. అయినప్పిటకి ప్రతిపక్ష సభ్యులు సభలో నిరసనలు, నినాదాలు కొనసాగించారు. దీంతో గందరగోళం మధ్య స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఇలా ఉండగా రాజ్యసభలో కూడా సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ అమెరికా నుంచి భారతీయులను బహిష్కరించిన అంశంపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. సభ ఎంతటికి సద్దుమనగకపోవడంతో గందరగోళం మధ్య డిప్యూటీ చైర్మన్ హరివంశ్ - రాజ్యసభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

**NSD**

-------------------------

## REV. PM REPLY IN RS

పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి - రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు సాయంత్రం రాజ్యసభలో సమాధానం ఇస్తారని - పార్లమెంట్ వ్యవహారాల మంత్రి - కిరణ్ రిజిజు - సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు. రెండు రోజుల క్రితం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది.

**NSD**

-------------------------

## REV. TRIPURA-AMIT SHAH-EMPLOYMENT

ఈశాన్య రాష్ట్రాలు - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో - అభివృద్ధి మార్గంలో పయనిస్తున్నాయని - హోంమంత్రి అమిత్ షా అన్నారు. త్రిపురలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 2 వేల 800 మందికి పైగా అభ్యర్థులకు - నియామక పత్రాలు అందించే కార్యక్రమంలో మంత్రి దృశ్యమాధ్యమం ద్వారా ప్రసంగించారు. త్రిపుర ప్రభుత్వం ఎటువంటి వివక్ష, అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో ఉద్యోగాలను కల్పిస్తోందని మంత్రి అన్నారు. శాశ్వత నివాసం కల్పించడం, విద్య, ఆరోగ్య సంరక్షణ  ఉద్యోగ అవకాశాలను అందించడం ద్వారా బ్రూ-రియాంగ్ ప్రజల జీవితాల్లో మోదీ ప్రభుత్వం సానుకూల మార్పును తీసుకొచ్చిందని అమిత్ షా అన్నారు.

**--------------------బైట్--------------**

**NSD**

----------------------------

## MORN. VOTER TURNOUT

70 మంది సభ్యుల ఢిల్లీ శాసనసభకు పోలింగ్ నిన్న ప్రశాంతంగా ముగిసింది. దాదాపు 60.42 శాతం ఓటింగ్ నమోదైంది. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 66.25 శాతం పోలింగ్ నమోదు కాగా, ఆగ్నేయ ఢిల్లీలో అతి తక్కువగా 56.16 శాతం ఓటింగ్  నమోదైంది. ఈ నెల 8వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఇదిలా ఉండగా నిన్న తమిళనాడులోని ఈరోడ్-ఈస్ట్ శాసనసభ స్థానానికి, ఉత్తర ప్రదేశ్‌లోని మిల్కీపూర్ శాసనసభ స్థానానికి ఉప ఎన్నికల పోలింగ్ జరగగా ఈరోడ్ ఈస్ట్ లో 67.97 శాతం,  మిల్కీపూర్ లో 65.35 శాతం పోలింగ్ నమోదైంది.

**NSD**

----------------------

## Mahakumbh

ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో ఈ రోజు "2025 జనజాతి సాంస్కృతిక సమాగం" జరగనుంది. దేశవ్యాప్తంగా 15 వేల మంది గిరిజనులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేస్తారని ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు. బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని 2025వ సంవత్సరాన్ని "జన్ జాతీయ గౌరవ్ వర్ష్" గా ప్రకటించారు.

**NSD**

------------------------------

## IMD WEATHER

అరుణాచల్ ప్రదేశ్, ఈశాన్య అస్సాంలో రేపటి వరకు ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ హిమాలయ ప్రాంతంలో ఈ నెల 8 నుంచి 11 వరకు పశ్చిమ హిమాలయ ప్రాంతంలో తేలికపాటి వర్షాలు, మంచు కురుస్తుందని ఆ శాఖ తెలియజేసింది. ఒడిశా, హిమాచల్ ప్రదేశ్‌లలో రేపటి వరకు దట్టమైన పొగమంచు, ఉత్తర రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో చలిగాలులు ఎక్కువగా వీచే అవకాశం ఉందని IMD తెలిపింది.

**NSD**

-------------------------

## FRANCE-NO CONFIDENCE VOTE

ఫ్రెంచ్ ప్రభుత్వం, ఆ దేశ పార్లమెంట్ లో నిన్న ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో నెగ్గింది. దీంతో ఆ దేశం 2025 బడ్జెట్ ప్రవేశపెట్టడానికి మార్గం సుగమమైంది. అంతకుముందు ఆ దేశ ప్రధానమంత్రి ఫ్రాంకోయిస్ బేరో - రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రత్యేక అధికారాలను ఉపయోగించి - సభ్యుల ఓట్లు లేకుండానే బడ్జెట్ ను ఆమోదింపచేసుకుందామని చేసిన ప్రయత్నం - ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి కారణమైంది. కేవలం 128 మంది సభ్యులు మాత్రమే తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా, ఈ తీర్మానం నెగ్గడానికి మొత్తం నేషనల్ అసెంబ్లీ సీట్లలో సగానికి పైగా సభ్యుల మద్దతు అవసరం ఉంది. అంతకుముందు సోషలిస్ట్, పార్ రైట్ నేషనల్ ర్యాలీ పార్టీలకు చెందిన సభ్యులు ఈ తీర్మానానికి మద్దతు ఇవ్వడంలేదని ప్రకటించారు. ఫ్రాన్స్  రాజ్యాంగం ప్రకారం ఈ అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో బడ్జెట్ చట్టరూపం దాల్చినట్లుగా పరిగణిస్తారు.

**NSD**

-----------------------------

**TRUMP CONDEMNATION**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల   గాజా స్ట్రిప్‌ను "స్వాధీనం చేసుకోబోతున్నట్లు" చేసిన ప్రతిపాదనను - పాలస్తీనా నాయకులతో పాటు ఈజిప్ట్, జోర్డాన్   సౌదీ అరేబియా పాలక నేతలు పాలస్తీనా హక్కులు అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనగా పేర్కొన్నారు. చట్టబద్ధమైన పాలస్తీనా హక్కుల విషయంలో  రాజీ ఉండదని ఈ ప్రతిపాదన అంతర్జాతీయ చట్టం  తీవ్రమైన ఉల్లంఘన కిందకు వస్తుందని - పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ చెప్పారు. గాజాలో   కాల్పుల విరమణ ప్రారంభమైనప్పటి నుండి ఇజ్రాయెల్

జైళ్లలో పాలస్తీనా ఖైదీలకు బదులుగా హమాస్ నుండి కొంతమంది ఇజ్రాయెల్ బందీల విడుదల జరుగుతుండగా, రెండు వారాల తరువాత  ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

**NSD**

-------------------------------

**IND vs ENG ODI**

మూడు మ్యాచ్‌ల వన్డే క్రికెట్ సిరీస్ లో భాగంగా ఈ రోజు  నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగే మొదటి మ్యాచ్ లో  భారత్ - ఇంగ్లాండ్ జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్  మధ్యాహ్నం 1 గంట 30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. కాగా ఇంగ్లాండ్ జట్టు పై ఐదు మ్యాచ్‌ల టి 20 అంతర్జాతీయ సిరీస్‌లో భారత్, ఇటీవల 4-1 తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే.. ఈ రోజు జరగబోయే మొదటి వన్డేతో స్టార్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ,  రోహిత్ శర్మ తిరిగి జట్టు కోసం ఆడుతుండగా వరుణ్ చక్రవర్తిని కూడా ఈ సిరీస్ కోసం ఎంపిక చేశారు. రోహిత్ శర్మ జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు. భారత జట్టు - వచ్చే ఆదివారం కటక్ లో - ఇంగ్లాండ్ జట్టుతో - రెండవ మ్యాచ్ ఆడనుండగా. మూడవది  చివరి వన్డే - ఈ నెల 12 న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతుంది.

**NSD**

---------------------------------

**SRI LANKA - TOURISM**

2025 జనవరిలో శ్రీలంక రికార్డు స్థాయిలో పర్యాటక సందర్శను సాధించగా సందర్శకుల సంఖ్యలో భారత్  ఆధిపత్యం కొనసాగుతోంది. శ్రీలంక పర్యాటక

అభివృద్ధి సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఆ దేశంలో 2.52 లక్షలకు పైగా పర్యాటక రాకపోకలు జరిగాయని వెల్లడించింది.  కోవిడ్ కు ముందున్న కాలంలో నమోదైన  ఉత్తమ గణాంకాలను కూడా ఈ గణాంకాలు అధిగమించాయి.

**NSD**

---------------------------

**GAURAV** **DP-I**

**06.02.2025**

**REV. PM REPLY IN RS**

Prime Minister Narendra Modi will reply in the Rajya Sabha today on the motion of thanks for President Droupadi Murmu's address to the joint sitting of both Houses of Parliament. Mr. Modi will reply in the Upper House in the evening. This was informed by Parliament Affairs Minister Kiren Rijiju in a social media post. Two days ago, the Lok Sabha had adopted a motion of thanks for the President's address.

**<><>DIWKER/RAHISUDDIEN/1024 HRS**

**PARAS** **MP-I**

**06.02.2025**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast light to moderate rainfall accompanied with thunderstorms and lightning over Arunachal Pradesh and northeast Assam till tomorrow, and heavy rainfall over Arunachal Pradesh tomorrow. IMD said that another fresh Western Disturbance is likely to affect Western Himalayan Region from Saturday. Under its influence, light rainfall and snowfall activity is likely over Western Himalayan Region during 8th to 11th of this month.

The Weather agency said that dense fog conditions are very likely to continue to prevail during early morning hours in Odisha and Himachal Pradesh till tomorrow. IMD also said that cold wave conditions are very likely in some parts of Himachal Pradesh and north Rajasthan today.

<><><>

**RAHISUDDIEN/0705**

## MORN. VOTER TURNOUT

Voting for the 70-member Delhi Assembly concluded peacefully last evening, with a voter turnout of approximately 60.42 percent. The highest turnout of 66.25 percent was recorded in the North East Delhi district, while South East Delhi saw the lowest at 56.16 percent. Moreover, bye-polls took place in Erode-East assembly seat in Tamil Nadu and Milkipur in Uttar Pradesh. voter turnout was 67.97 per cent in Erode-East and approximately 65.35 percent in Milkipur.

**PARAS** **MP-I**
**06.02.2025**

## MORN. TRIPURA-AMIT SHAH-EMPLOYMENT

Union Home Minister Amit Shah has emphasized that the entire Northeast is now on the path of development under the leadership of Prime Minister Narendra Modi. He was addressing the distribution program of over 2800 appointment letters in Tripura government through video conference yesterday. He highlighted that the Tripura government is providing jobs with complete transparency, without any discrimination, recommendation, or corruption. The Home Minister recalled that in the last 10 years, Narendra Modi government has made three agreements in Tripura to bring peace to the state. He said, armed groups in Tripura have been eliminated, surrendered and joined the mainstream. He also said that the Modi government has brought a positive change in the lives of the Bru-Reang people by providing them with permanent residency, education, healthcare, and job opportunities. Mr. Shah added that the policies of the Narendra Modi government have transformed Tripura from a landlocked state to a land-linked state.

**[S/B-AMIT SHAH ON NORTH EAST-36 SECS]**

**<><> CB/0646 HRS.**

**Mahakumbh**

Janjati Sanskritik Samagam 2025 will be held at Mahakumbh, Prayagraj, today, with over 15,000 tribals from across the country set to participate. Our correspondent reports that during the six-day event, everyone will take a pledge to protect the culture and traditions of tribals. The year 2025 has been declared as Janjatiya Gaurav Varsh to commemorate the 150th birth anniversary of Birsa Munda.

**GAURAV : PAWAN DPP 06.02.2025**

**PARL ADJOURN**

Both Houses of Parliament were adjourned until 12 PM after opposition parties protested over the issue of the deportation of Indian nationals from the United States of America. In Lok Sabha, as soon as the House met, opposition parties, including the Congress, Samajwadi Party, Trinamool Congress, and others, started sloganeering and demanded a discussion on the issue. Congress had moved an adjournment motion in this regard earlier. The Speaker, Om Birla, said that the matter pertains to a foreign nation and urged the protesting members to let the House function normally. However, the opposition members were unrelenting and continued protesting and sloganeering in the House. Amid the pandemonium, the Speaker adjourned the lower House until 12 noon.

Meanwhile, as soon as the proceedings began in Rajya Sabha, the opposition members started protesting and demanded a discussion on the deportation issue. Amid the continued ruckus, Deputy Chairman Harivansh adjourned the Upper House until noon.

**<><><>**

**BS/PARLIAMENT TEAM/1137 HRS**

**BAIG: MOHBAN NP-II 05/02/2025**

**FRANCE-NO CONFIDENCE VOTE**

France's government survived a no-confidence vote on Wednesday in parliament, clearing the way for the adoption of the 2025 budget.

Earlier Prime Minister François Bayrou had invoked special

constitutional powers to secure approval of the budget bill without a vote by lawmakers, which led to the no-confidence motion.

Only 128 lawmakers voted in favour of the motion, far short of the 289 votes, half of the National Assembly's seats, required it to pass.

Earlier, Both Socialist and far-right National Rally lawmakers had announced not to support the motion.

Under France's Constitution, the motion's failure automatically enacts the 2025 budget into law.

**<><><>BAIG/PTI/2313 HRS**

**PARAS MP-II 06.02.2025**

**CRICKET - IND VS ENG**

In Men's Cricket, the first match of the three-match ODI series between India and England will be played at the Vidarbha Cricket Association Stadium in Nagpur, Maharashtra this afternoon. The match will begin at 1:30 PM. Both the sides will test their ODI performances before going into the Champions Trophy later this month. India recently secured an emphatic 4-1 victory in the five-match T20 International series against the visitors.

Jos Butler led England team is largely similar to what they had picked for T20 series. The hosts have experienced Rohit Sharma back as skipper and star batter Virat Kohli has also returned to the side. Varun Chakravarthy has also been added to the Indian squad for series. Indian team will play their second match against England in Cuttack on Sunday. The third and final ODI will be played in Ahmedabad on 12th of this month.

<><><>

**CHIRAG/BAIG/NET/0501 HRS**

**GAURAV : PAWAN DP-II**
**06.02.2025**

**SRI LANKA - TOURISM**

Sri Lanka has witnessed record number of tourist arrivals in January 2025 as India continues to dominate as the top source market. The data released by Sri Lanka Tourism Development Authority has revealed over 2.52 lakh tourist arrivals in the island. The figures have surpassed the best figures recorded in pre covid times as well. India maintained its position as

Sri Lanka’s largest source of tourist traffic, accounting for 17.2 percent of total arrivals. The Russian Federation ranked second, with 13.5 percent, followed by the United Kingdom at 8.6 percent. Over 2 Million tourist arrivals were reported in the year 2024 signalling a revival of tourism industry. The Sri Lanka Tourism Development Authority hopes to improve the tourism figures to 3 million this year with a targeted revenue of 5 billion dollars.

<><><>

**AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/1026 HRS**

**GAURAV::RZ** **EP-II**
**05-02-2025**

**TRUMP CONDEMNATION**

Palestinian leaders, along with regional leaders from countries such as Egypt, Jordan, and Saudi Arabia, have rejected US President Donald Trump's recent proposal to have the United States "take over" the Gaza Strip, calling it a violation of Palestinian rights and international law. Palestinian President Mahmoud Abbas emphasized that legitimate Palestinian rights are non-negotiable and that the proposal will constitute a serious violation of international law. It comes two weeks after the start of a fragile ceasefire in Gaza, during which Hamas has released some Israeli hostages in exchange for Palestinian prisoners in Israeli jails. Earlier, Mr. Trump's proposal was to have the United States "take over" the Gaza Strip and resettle its Palestinian residents.

**<><><> MANAL/ NET/2023 HRS**